# క్షేత్ర స్థాయిలోనే ప్రతిభను గుర్తించేందుకు కృషి

## వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కంట్రోల్ కమిటీ చైర్మన్ పీకే మహంతి



నర్సాపూర్ : గ్రామ స్థాయిలోని వాలీబాల్ క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కృషి చేస్తోందని ఫెడరేషన్ కంట్రోల్ కమిటీ చైర్మన్ పీకే మహంతి అన్నారు. నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో జరుగుతున్న 38వ సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీలను పర్యవేక్షించేందుకు వచ్చిన ఆయన సాక్షితో మాట్లాడారు. గ్రామ స్థాయిలో వాలీబాల్ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా, రాష్ట్ర స్థాయి వాలీబాల్ అసోసియేషన్లు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తాయన్నారు. ప్రణాళికాబద్ధంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రస్తుతం నర్సాపూర్‌లో జరుగుతున్నాయన్నారు. ఇక్కడ ప్రతిభ కనబర్చిన వివిధ రాష్ట్రాలకు చెందిన బాలుర జట్ల నుంచి 50 మందిని, బాలికల జట్లనుంచి 50 మందిని ఎంపిక చేసి వారికి వచ్చే ఏడాది మే నుంచి జూలై వరకు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు.





సర్వీస్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, మహారాష్ట్ర బిహార్ జట్ల మధ్య జరిగిన పోటీ

### పోటీలతో నర్సాపూర్‌కు గుర్తింపు..

జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో జాతీయ వాలీబాల్ పోటీలు చేపట్టడంతో నర్సాపూర్‌తో పాటు మెదక్ జిల్లాకు గుర్తింపు వచ్చిందని జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, స్థానిక శాసనసభ్యుడు చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం వారు స్థానిక బీవీఆర్ఐటీ కళాశాలలో కొనసాగుతున్న వాలీబాల్ పోటీలను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధర్ యాదవ్‌తో కలిసి తిలకించారు. క్రీడలు నిర్వహిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధర్ యాదవ్‌ను జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభినందించారు.

### పోటాపోటీగా పోటీలు..

నర్సాపూర్‌లో జరగుతున్న వాలీబాల్ పోటీలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి. మూడవ రోజైన మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్ పోటీలు నువ్వా నేనా అనే రీతిలో కొనసాగాయి. పోటీల్లో విజేతల వివరాలను తెలంగాణ రాష్ట్ర రెఫరీ బోర్డు చైర్మన్ అశోక్‌కుమార్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్ వివరించారు. లీగ్‌మ్యాచ్‌లో బాలుర విభాగం పూల్ ఏలో మణిపూర్ జమ్ముకాశ్మీర్ జట్ల మధ్య హోరా హోరీగా జరుగగా మణిపూర్‌కు 114 పాయింట్లతో గెలుపొందింది. చత్తీస్‌గఢ్‌పై తమిళనాడు, బిహార్‌పై ఏపీ జట్టు గెలుపొందాయి. పూల్ బీలో పాండిచ్చేరిపై ఉత్తరప్రదేశ్, త్రిపురపై కర్ణాటక, గోవాపై హర్యానా, జార్ఖండ్‌పై గుజరాత్ గెలుపొందాయి. కాగా పూల్ సీలో మధ్యప్రదేశ్‌పై ఉత్తరాఖాండ్ , రాజస్తాన్‌పై పంజాబ్ , తెలంగాణపై ఉత్తరాఖాండ్, జార్ఖండ్‌పై కేరళ జట్టు గెలిచింది. పూల్ డీలో ఒడిశాపై వెస్ట్ బెంగాల్, చండీగఢ్‌పై మహారాష్ట్ర గెలుపొందాయి.

### బాలికల విభాగంలో...

బాలికల విభాగంలో పూల్ ఏలో తెలంగాణపై మహారాష్ట్ర, జార్ఖండ్‌పై మధ్యప్రదేశ్ గెలుపొందాయి. పూల్ బీలో జమ్మూకాశ్మీర్‌పై వెస్ట్‌బెంగాల్, పాండిచ్చేరిపై ఉత్తరప్రదేశ్, గోవాపై ఒడిశా జట్టు గెలిచింది. పూల్ సీలో ఏపీపై కేరళ, ఢిల్లీపై చత్తీస్‌గఢ్, ఉత్తరఖాండ్‌పై రాజస్తాన్ జట్లు గెలుపొందాయని వారు వివరించారు. పూల్ డీలో కర్ణాటకపై గుజరాత్, బిహార్‌పై హర్యానా, పంజాబ్‌పై మణిపూర్ గెలుపొందాయి





క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే తదితరులు. మంగళవారం రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుగులో సర్వీస్ చేస్తున్న జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధర్ యాదయవ్, పక్కన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSION

■ B.Ed- 75000/-(2014-15), 25,000/- (2015-17) D.Ed-1,20,000/-(2014-16) 1,10,000/-(2015-17) B.P.ed-30,000/-(2015-17) M.ed-50,000/-(2015-17), Contact : 91007 30522. [R-683944]

Services

BUSINESS OFFER

■ మీ ఇంటి వద్దనే ఉండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 SMS లు (మెసేజ్‌లు) పంపుతూ వారానికి 3,500 సంపాదించుకోండి. 100% గ్యారెంటీ. సంప్ర. 7386325549. [M-554848]

■ తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం టిష్యూపేపర్, పేపర్‌ప్లేట్ మిషన్, మెటీరియల్ బై బ్యాక్ అగ్రిమెంట్ రాయల్ పేపర్. సంప్ర. 8810601186/ 87. [HA-1625]

■ హోమ్ బేస్డ్ జాబ్ నిరుద్యోగులకు శుభవార్త. ప్రముఖ ... SMS చేస్తూ నెలకు 15-20 వేలు సంపాదించే ... 500 మంది M/F కావలెను. మీ పూర్తి అడ్రస్ Call చెయ్యండి. 9102079055, 7033328881. [W-558632]

LOANS

■ ఫైనాన్స్ కంపెనీ అన్ని రకాల రుణం లభించును. 48 గంటలు మాత్రమే. ఫోన్: 7291813087, 7291813056. [DA-1619]

■ ఫైనాన్స్ కంపెనీ అన్ని రకాల రుణం లభించును. 58 గంటలు మాత్రమే. ఫోన్: 9210185776, 7291813103. [DA-1620]

■ బ్యాంక్ లోన్స్, నో ఇన్‌కమ్‌ప్రూఫ్, పర్మిషన్ లేకున్నా, పర్చేస్, కన్‌స్ట్రక్షన్, మార్టిగేజ్, టేకోవర్, ఓపెన్ ల్యాండ్స్, Rate of Interest 9% ప్రైవేట్ ఫైనాన్స్. 8096423921. [H-560017]

Wanted

■ Hyd. లోని ప్రముఖ ఫార్మా, ఫ్యాన్, పేపర్, ప్లాస్టిక్, కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 12-18 వేలు. రూం+భో॥ సౌ॥ చదువు లేకున్నా జాబ్ గ్యారంటీ. సంప్ర. 8143458180. [HA-7046]

■ Hyd. లోని ప్రముఖ కం॥లకై టీలు, ఫ్యాన్, సెల్‌ఫోన్, ఫార్మా కం॥లలో పనిచేయుటకు హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ అ॥ కావలెను. జీతం: 10-18 వేలు, రూం+భో॥ సౌకర్యం. ఫోన్: 8480292862. [HA-7054]

■ Hyd. లోని కం॥లైన బిస్కెట్, చాక్లెట్, ఫార్మా ఫ్యాన్, టైర్ మొ॥ కం॥లో డైరెక్ట్‌గా పనిచేయుటకు హెల్పర్స్ & ప్యాకర్స్ అ॥ కా. జీ: 10-17వేలు. రూం+ భో॥ ఫ్రీ. చదువు లేకున్నా. 9080983563. [HA-9481]

■ Hyd లోని బిస్కెట్, చాక్లెట్, ఫ్యాన్, టీలు, ...

■ మీ ఖాళీ సమయంలో మీ ఇంటి వద్దనే ఉంటూ మా కంపెనీకి సంబంధించిన వివరాలు ఫోన్‌లో వివరిస్తు వారానికి 4000/- సంపాదన. 100% గ్యారంటీ. 7097949181, 8801637395. [H-560110]

■ Govt(R) సొంత మం॥ల్లో & కం.లో Do's, సూపర్‌వైజర్స్ ATM లో భద్రతా సిబ్బంది (5th to డిగ్రీ) స్త్రీ/పు కావలెను॥ జీతం:12000 ఫ్రీ రూం, మీల్స్, ఉద్యోగం గ్యారంటీ వానవి గ్రూప్స్. 9573066724, 9573067524 [WA-190]

■ ఉద్యోగాలు: డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు 28 సం॥లోపు యువతీ యువకులు కావలెను. అ॥ 7th ఇంటర్ P/F, రూంఫ్రీ, ఫీజులేదు. సిద్దిపేట, అడ్రస్: SMS 9010838163 [W-556699]


■ డైరెక్ట్ జాబ్ : Hyd.లోని బిస్కెట్, చాక్లెట్, ఫ్యాన్, బాక్స్, ఫార్మా కంపెనీలకై హెల్పర్స్ ప్యాకర్స్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 9-18 వేలు. రూం+భో॥ ఫ్రీ బోనస్ 1000/-. చదువు లేకున్నా జాబ్. ఫోన్: 8499804402 [HA-7062]

■ డైమండ్ జాబ్స్! మీ ఇంటివద్దనే ఉంటూ పార్ట్‌టైం (ఫామ్ ఫిల్లింగ్) జాబ్ చేస్తూ ప్రతి రోజు రూ. 800/-. సంపాదన (మొదటి 45మందికి అవకాశం) రోజా. ఫోన్: 8801445958, 8801288944 [H-560111]

■ కాకతీయ ఆర్గానిక్ కం॥ ఆఫీస్‌లో పని చేయుటకు లేడీ టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, టీంలీడర్స్, లేడీ ఇన్‌చార్జ్ అర్జెంటుగా కావలెను. జీ॥ 8-12 వేలు, రూం+ భో॥ సౌకర్యం. ఆఫీస్ Hyd, ఖమ్మం. 9989999876, 9989999181 [HA-545479]

■ మెదక్ జిల్లాలో నూతనంగా ప్రారం॥ లి. కం.ల కు ఏరియా సూ.వైజర్లు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 18500 OTతో 24500, బోనస్ 2000, రూం+భోజనం ఫ్రీ, Q: 5th to డిగ్రీ, ADY సర్వీసెస్, Flat No. 202, వినయ్ రెసిడెన్సీ, DSNR, Hyd, 9515570393, 9515573932 [T-549380]

# బీవీఆర్ఐటీలో వాలీబాల్ సందడి



ఛత్తీస్‌ఘడ్, తమిళనాడు జట్లమధ్య



ఆంధ్రప్రదేశ్, కేరళబాలికల జట్లమధ్య

**నర్సాపూర్:** నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో మూడురోజులుగా కొనసాగుతున్న 38వ సబ్‌జూనియర్ జాతీయవాలీబాల్ పోటీలు క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. పట్టణంలోని పలు జూనియర్, డిగ్రీకళాశాలలు, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఇంజినీరింగ్ విద్యార్థులు పోటీలను తిలకించడానికి భారీగా తరలిరావడంతో బీవీఆర్ఐటీ ఆవరణ కిక్కిరిసిపోయింది. ఎటుచూసినా ఈలలు, చప్పట్ల మోతలే వినిపించాయి. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారుల ఆహారపు అలవాట్లను గుర్తించిన నిర్వాహకులు వారికి అనుగుణమైన భోజన ఏర్పాట్లు చేశారు.

● బాలుర విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు వరుస విజయాలతో దూసుకుపోతుంది. సోమవారం ఛత్తీస్‌ఘడ్‌పై గెలుపొందిన ఈ జట్టు మంగళవారం బీహార్‌పై 25-13,25-15,25-11పాయింట్ల తేడాతో విజయం సాధించింది. మధ్యప్రదేశ్‌పై ఉత్తరాఖండ్, జార్ఖండ్‌పై గుజరాత్, రాజస్థాన్‌పై పంజాబ్, ఒడిశాపై పశ్చిమ బంగ, చండీఘర్‌పై మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌పై తమిళనాడు జట్లు విజయం సాధించాయి.

● బాలికల విభాగంలో పశ్చిమబంగ, ఉత్తర్‌ప్రదేశ్ జట్లు రెండోసారి విజయాన్ని సాధించాయి. సోమవారం ఒడిశాపై గెలుపొందిన పశ్చిమబంగ జట్టు మంగళవారం జమ్మూకశ్మీర్‌పై 25-5,25-6,25-4పాయింట్ల తేడాతో గెలుపొందింది. సోమవారం జమ్మూకశ్మీర్ జట్టుపై గెలుపొందిన ఉత్తర్‌ప్రదేశ్ బాలికలజట్టు మంగళవారం పాండిచ్చేరిపై 25-21,25-13,25-10పాయింట్ల తేడాతో గెలుపొందింది. తెలంగాణ బాలికలజట్టుపై మహారాష్ట్రజట్టు 25-14,25-12, 25-11 పాయింట్ల తేడాతో గెలుపొందింది. గోవాపై ఒడిశా, జార్ఖండ్‌పై మధ్యప్రదేశ్, కర్ణాటకపై గుజరాత్‌జట్టు విజయం సాధించాయని నిర్వాహకులు తెలిపారు.

## ప్రతీ ఒక్కరూ ప్రతిభ చాటాలి

**నర్సాపూర్:** జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు విజయాన్ని సాధించాలనే తపనతో ముందుకు సాగాలని జడ్పీఛైర్‌పర్సన్ రాజమణి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు అన్నారు. నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీలో జరుగుతున్న 38వ సబ్‌జూనియర్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలను వారు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని 27 రాష్ట్రాలకు చెందిన బాలబాలికలు పోటీలకు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లావాలీబాల్ సంఘం అధ్యక్షులు మురళీయాదవ్ మాట్లాడుతూ వాలీబాల్ మంచి భవిష్యత్తు ఉన్నఆటఅని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ బాలికల జట్టును పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లానాయకులు అశోక్‌గౌడ్, మల్లేశ్ యాదవ్, పీఎల్లక్ష్మీనర్సింహారెడ్డి, రమేశ్‌నాయక్, తెరాస మండలాధ్యక్షులు చంద్రశేఖర్, స్థానిక సర్పంచి వెంకటరమణారావు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పట్టుదలగాలాడి ప్రత్యేకంగా నిలవాలని హత్నూర జడ్పీటీసీ పల్లెజయశ్రీ అన్నారు. రాజస్థాన్, ఉత్తరాఖండ్ బాలికల జట్ల మధ్య పోటీలను ఆమె ప్రారంభించారు.



తెలంగాణ బాలికలజట్టును పరిచయం చేసుకుంటున్న జడ్పీఛైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, వాలీబాల్ సంఘంజిల్లా అధ్యక్షులు మురళీయాదవ్



తిలకిస్తున్న ప్రేక్షకులు

# వాలీబాల్ క్రీడను విస్తరిస్తాం

**నర్సాపూర్:** కొత్తరాష్ట్రమైన తెలంగాణలో వాలీబాల్‌క్రీడను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేశ్‌బాబు, ప్రధానకార్యదర్శి మనోజ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నిజామొద్దీన్‌లు మంగళవారం తెలిపారు. నర్సాపూర్‌లో జరుగుతున్న వాలీబాల్ పోటీలను తిలకించేందుకు భారతజట్టు మాజీ కెప్టెన్ సింగారావు ఇక్కడికి రాగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. వాలీబాల్‌లో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఎంతోమంది యువకులు వాటీబాల్ క్రీడపట్ల ఆసక్తి చూపుతున్నా ప్రభుత్వపరంగా ప్రోత్సాహం కరవైందన్నారు. నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్‌లలో మంచి ఆటగాళ్లున్నారని తెలిపారు. నర్సాపూర్‌లో జరుగుతున్న జాతీయసబ్‌జూనియర్ పోటీలకు నెలముందు నుంచే ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. క్రీడాకారులకు రెండుశాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలన్నారు.




భారత వాలీబాల్‌జట్టు మాజీకెప్టెన్ సింగారావును సన్మానిస్తున్న వాలీబాల్ సంఘం నాయకులు

# గెలుపే ధ్యేయంగా సాగిన పోటీలు

**నర్సాపూర్ మూడో రోజు కొనసాగిన జాతీయ వాలీబాల్ పోటీలు - హాజరై ఆసక్తిగా తిలకించిన ప్రజాప్రతినిధులు**




ఆటను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి

నర్సాపూర్,నమస్తే తెలంగాణ : నర్సాపూర్‌లోని బీవీఆర్ ఐటీలో కళాశాలలో కొనసాగుతున్న 38 జాతీయ వాలీబాల్ సబ్ జూనియర్ పోటీల్లో మూడోరోజు కూడా ఉత్కంఠగా సాగాయి. మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగాయి. పోటీలు చివరి దాకా గెలుపే లక్ష్యంగా నువ్వా..నేనా అన్నట్లుగా సాగాయి. బాలుర విభాగం లో మొత్తం 18 జట్లు పాల్గొన్నాయి. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్‌పై 3-0తేడాతో ఉత్తరాఖండ్, జార్ఖండ్‌పై 3-0తేడాతో గుజరాత్, రాజస్థాన్‌పై 3-1తో పంజాబ్, ఒడిశాపై 3-2 తేడాతో పశ్చిమబంగ, చండీగఢ్‌పై 3-0తేడాతో మహారాష్ట్ర, బీహార్‌పై 3-0 తేడాతో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌పై 3-0తేడాతో తమిళనాడు, తెలంగాణపై 3-0తేడాతో ఉత్తరాఖండ్ జట్లు గెలుపొందాయి.

**బాలికల విభాగంలో..**

బాలికల విభాగంలో మొత్తం 12జట్లు పోటీ పడ్డాయి. ఇందులో భాగంగా జమ్ముకాశ్మీర్‌పై 3-0 పాయింట్‌తో పశ్చిమబంగ, పాండిచ్చేరిపై 3-0తేడాతో ఉత్తరప్రదేశ్, గోవాపై 3-1తేడాతో ఒడిశా, తెలంగాణపై 3-0తేడాతో మహారాష్ట్ర, జార్ఖండ్‌పై 3-0తో మధ్యప్రదేశ్, కర్నాటకపై 3-1తేడాతో గుజరాత్ జట్లు విజయం సాధించాయి.

తెలంగాణ రెఫరీ బోర్డు చైర్మన్ అశోక్‌కుమార్, కంట్రోల్ కమిటీ సభ్యులు సయ్యద్ అక్తర్, వైస్ చైర్మన్ మోహన్‌రావులు ఫలితాలను ఎప్పటికప్పుడు వెల్లడించారు. కాగా వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కంట్రోల్ కమిటీ చైర్మన్ పీకే మహంతి, జాయింట్ సెక్రెటరీలు సుబేసింగ్, కమలేశ్ కాళా, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరి మనోజ్‌రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మనోహర్‌గౌడ్, జడ్పీటీసీ పల్లెజయశ్రీ తదితరులు పాల్గొని పోటీలను ఆసక్తిగా తిలకించారు.





బాల్‌ను సర్వీస్ చేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి




ఉత్కంఠంగా సాగిన తెలంగాణ, మహారాష్ట్ర బాలికల జట్ల మ్యాచ్

# మహారాష్ట్ర చేతిలో తెలంగాణ బాలికల జట్టు ఓటమి

## మ్యాచ్‌లను తిలకించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి





మూడో రోజు జరిగిన లీగ్ మ్యాచ్‌ల దృశ్యాలు

**నర్సాపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త**

నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని బివిఆర్ఐటి క్యాంపస్ మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న 38వ జాతీయ సబ్‌జూనియర్ వాలీబాల్ పోటీల్లో మహారాష్ట్ర బాలికల జట్టు తెలంగాణ బాలికలజట్టుపై విజయం సాధించింది. తిరుగులేని ఆధిక్యంతో వరుససెట్లలో గెలుపొందడం ద్వారా ఆజట్టు మెరుగైన ప్రతిభతో ముందకు దూసుకెళ్లింది. ఆదివారం నుంచి ప్రారంభమైన 38వ జాతీయ సబ్‌జూనియర్ వాలీబాల్ పోటీలు మూడరోజు మంగళవారం సైతం క్రీడాభిమానులకు కనువిందు చేస్తూ సాగాయి. బివిఆర్ఐటి క్యాంపస్‌లోని క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ పోటీలకు హాజరైన వివిధ రాష్ట్రాలకు చెందిన బాలుర,బాలికల జట్లు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం వరకు జరిగిన మ్యాచ్‌లలో బాలుర విభాగంలో , మధ్యప్రదేశ్‌పై ఉత్తరాఖండ్ విజయం సాధించగా,జార్ఖండ్‌పై గుజరాత్,రాజస్తాన్‌పై పంజాబ్, ఒడిస్సాపై పశ్చిమబెంగాల్,చండీఘర్‌పై మహారాష్ట్ర, బిహార్‌పై ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌పై తమిళనాడు జట్లుగెలుపొందాయి. అదే విధంగా బాలికల విభాగంలో జమ్ముకశ్మీర్‌పై పశ్చిమబెంగాల్, పాండిచ్చేరిపై ఉత్తరప్రదేశ్, గోవాపై ఒడిశ్శా,తెలంగాణపై మహారాష్ట్ర, కర్నాటకపై గుజరాత్‌లు గెలిచాయి.

### మ్యాచ్‌లను తిలకించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మంగళవారం జరిగిన జాతీయవాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించిన కొన్ని మ్యాచ్‌లను స్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి తిలకించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ప్రోత్సహించారు. ఆయన వెంట పార్టీ జిల్లా అధ్యక్షులు మురళీయాదవ్,నాయకులు డి.అశోక్‌గౌడ్, సత్యానారాయణ గౌడ్, చంద్రశేఖర్, భిక్షపతి, మల్లేష్‌యాదవ్, నాగేష్, మజ్జు తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి

# ఆసక్తికరంగా వాలీబాల్ పోటీలు



పోటీలను ఆసక్తిగా తిలకిస్తున్న రాజమణి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మురళీధర్‌యాదవ్

నర్సాపూర్: సబ్‌జూనియర్ జాతీయ వాలీబాల్ పోటీలు ఆసక్తికరంగా సాగాయి. నర్సాపూర్ సమీపంలో టీపీఆర్‌ఐటీ కళాశాలలో నిర్వహిస్తున్న టోర్నమెంటు మూడో రోజు మంగళవారం క్రీడలను తిలకించడానికి జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జడ్పీటీసీ జయశ్రీ మైదానానికి వచ్చారు. ఈ సందర్భంగా వారు పోటీలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్ర బాలిక జట్ల మధ్య జరిగిన పోటీని జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఎంతో ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్, సర్పంచ్ వెంకటరమణారావు, ఎంపీటీసీ సురేశ్, నాయకులు నర్సింహారెడ్డి, నర్సింగ్‌రావు, అశోక్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, చంద్రశేఖర్, రమేశ్‌నాయక్, భిక్షపతి, యాదగిరి, ప్రవీణ్, మజ్జు, ఖదీర్, బుచ్చేశ్ యాదవ్, బాల్‌రెడ్డి, నారాయణరెడ్డి

# అభివృద్ధి ఫలాలు అందరికీ: ఎమ్మెల్యే

కౌడిపల్లి: పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులంద రికీ గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందిస్తామన్నారు. మంగళవారం కౌడిపల్లి లోని మండల పరిషత్ కార్యాలయంలో దీపం పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు పద్మానర్సింహారెడ్డి అధ్య క్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాలుకా పరిధిలోని ఆరు మండలాల్లో ఇప్పటి వరకు 5 వేల కనె క్షన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల జడ్పీ టీసీ సభ్యురాలు యాదమ్మ, డీసీసీబీ వైస్ చైర్మన్ గోవ ర్ధన్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సతీష్, ఎంపీ డీవో శ్రీరాములు, ఎంపీటీసీలు, సర్పంచుల ఫోరం అధ్య క్షులు శంకరగౌడ్, లక్ష్మణ్, అధికారులు పాల్గొన్నారు.

✸ మండల పరిధిలోని రాజిపేట గ్రామంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామా నికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ పాప, ఎంపీపీ ఉపాధ్యక్షులు సతీష్, ఇన్‌చార్జి తహసీల్దార్ మాలతి, గ్రామశాఖ తెరాస అధ్యక్షులు లింగంగౌడ్, నాయకులు గణేష్‌గౌడ్, సత్యాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని ముద్రాజిపల్లి గ్రామంలోని ప్రాథ మిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు గదికి



కౌడిపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోంలానాయక్,ఉపసర్పంచ్ లక్ష్మీసత్యాగౌడ్, పాఠశాల హెచ్‌ఎం ఊర్మిల, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వార్డుసభ్యురాలు సీరుడి లక్ష్మి ఆధ్వ ర్యంలో పలువురు ఎమ్మెల్యే సమక్షంలో తెరాసలో చేరారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలోని తన స్వగృ హంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జాతీయ గణన సవరణ సర్వేలో వివరాలను నమోదు చేసుకున్నారు. మండల ఇన్‌చార్జి తహసీల్దార్ మాలతి, సహాయ గణాంక అధి కారి చంద్రకళ, ఎన్యూమరేటర్ ఎషేందర్‌రెడ్డిలు వివ రాలు నమోదు చేశారు. వరంగల్ పార్లమెంటు ఉప ఎన్నికల్లో తెరాస ఘన విజయం సాధించడంతో విజ యోత్సవ సంబరాలు జరుపుకున్నారు.



మిఠాయిలు పంచుతున్న మదన్‌రెడ్డి, మురళీయాదవ్

## తెరాస సంబరాలు

నర్సాపూర్: వరంగల్ లోక్‌సభ ఉపఎన్నికల్లో తెరాస అ భ్యర్థి దయాకర్ గెలుపొందడం పట్ల నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుములమదన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. టీటీఆర్ఎటీ అతిథిగృహంలో ఎన్నికల ఫలితాలను తెరాస జిల్లాఅధ్య క్షుడు మురళీయాదవ్‌తో కలిసి టీవీలో వీక్షించారు. ఫలితం తెరాసకు అనుకూలంగా రావడంతో అక్కడే ఉన్న క్రీడాకారులకు స్వీట్లు పంచారు. వరంగల్ ఉపఎన్నిక ఫలి తమే నారాయణఖేడ్‌లోనూ పునరావృతం అవుతుందని తెరాసజిల్లా అధ్యక్షులు మురళీయాదవ్ అన్నారు.

కొల్చారం: వరంగల్ పార్లమెంటు స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో తెరాస అభ్యర్థి భారీ మెజారిటీతో గెలు పొందడంతో మండల కేంద్రమైన కొల్చారంలో తెరాస నాయకులు సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల .శాఖ అధ్యక్షులు యాదాగౌడ్, తెరాస జిల్లా నాయకులు లక్ష్మీనర్సింహాగౌడ్, శేఖర్, యువజన విభాగం మండలశాఖ అధ్యక్షులు గౌరీశంకర్ పాల్గొన్నారు.

వెల్దుర్తి: వరంగల్ ఉప ఎన్నికలో తెరాస విజయం సాధించడంతో తెరాస నేతలు సంబరాలు చేసుకు న్నారు. వెల్దుర్తి సర్పంచ్ మోహన్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ఇతర నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పనితీరుకు ఇది నిదర్శనమన్నారు.



కొల్చారంలో టపాసులు కాలుస్తూ..



వెల్దుర్తిలో ...



తలపడుతున్న బిహార్, గుజరాత్ బాలుర జట్లు



గుజరాత్, హరియాణా బాలికల జట్లు

# గెలుపే లక్ష్యంగా

## కొనసాగుతున్న క్రీడాపోటీలు

న్యూస్‌టుడే, నర్సాపూర్

నర్సాపూర్‌లోని బీవీఆర్‌ఐటీలో జరుగుతున్న సబ్‌జూనియర్ జాతీయస్థాయి వాలీబాల్‌పోటీలు రెండోరోజూ ఉత్కంఠగా సాగాయి. క్రీడాప్రాంగణం ఈలలు, చప్పట్లతో మారుమోగింది. ఉదయం ఎనిమిది గంటలనుంచే పోటీలు కొనసాగాయి. పోటీలు ప్రారంభమైన మొదటిరోజు బాలికలవిభాగంలో తెలంగాణజట్టు తమిళనాడుచేతిలో ఓటమిచెందగా, రెండోరోజు మధ్యప్రదేశ్‌పై తెలంగాణజట్టు విజయం సాధించింది. 25-13, 25-13, 25-11 పాయింట్ల తేడాతో లీగ్‌మ్యాచ్‌లో మధ్యప్రదేశ్‌పై తెలంగాణ జట్టు గెలుపొందింది. ఈ సమయంలో స్థానికుల్లో ఆనందం వ్యక్తమైంది.

గుజరాత్, హర్యాణా బాలికల జట్లమధ్య ఆసక్తికర పోరు కొనసాగింది. చివరకు గుజరాత్‌పై హర్యాణా 25-13, 25-12, 25-13 పాయింట్లతేడాతో గెలుపొందింది. ఉత్తరాఖండ్‌పై కేరళ, దిల్లీపై రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌పై ఛత్తీస్‌ఘఢ్, ఒడిశాపై పశ్చిమబంగ, గోవాపై పాండిచ్చేరి, జార్ఖండ్‌పై తమిళనాడు, పంజాబ్‌పై కర్నాటక, బీహార్‌పై మణిపూర్ జట్లు గెలుపొందాయి.

### బాలుర విభాగంలో

ఛత్తీస్‌ఘడ్‌పై 75-13, 25-21, 25-16 పాయింట్ల తేడాతో ఆంధ్రప్రదేశ్‌జట్టు విజయం సాధించింది. గోవాపై దిల్లీ, త్రిపురపై పాండిచ్చేరి, ఉత్తరప్రదేశ్‌పై హర్యాణా, జార్ఖండ్‌పై ఉత్తరాఖండ్, కేరళపై గుజరాత్, రాజస్థాన్‌పై మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌పై హిమాచల్‌ప్రదేశ్, ఒడిశాపై పంజాబ్‌జట్లు గెలుపొందాయి. తెలంగాణ వాలీబాల్‌సంఘం రెఫరీ బోర్డు ఛైర్మన్ అశోక్‌కుమార్, కంట్రోలు కమిటీ సభ్యులు సయ్యద్‌అక్తర్, వైస్‌ఛైర్మన్ మోహన్‌రావులు ఫలితాలను వెల్లడించారు.



తిలకిస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

### పోటీల్లో నర్సాపూర్ విద్యార్థి

స్థానిక బీవీఆర్‌ఐటీలో జరుగుతున్న సబ్‌జూనియర్ జాతీయవాలీబాల్ పోటీలలో బాలురవిభాగంలో తెలంగాణజట్టు నుంచి నర్సాపూర్ మండలం రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణకు పాల్గొనే అవకాశం వచ్చింది. లక్ష్మీనారాయణ ప్రస్తుతం దౌల్తాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. గతంలో వేల్పూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇతను పాల్గొన్నాడు.



మాట్లాడుతున్న ఎంపీ బీబీపాటిల్

# క్రీడలకు ప్రభుత్వ సహకారం

**నర్సాపూర్:** క్రీడలకు ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుందని జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ అన్నారు. నర్సాపూర్‌లోని బీవీఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న సబ్‌జూనియర్ జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ బాలుర జట్లమధ్య జరుగుతున్న పోటీలను తిలకించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం క్రీడలకు అధికప్రాధాన్యం ఇస్తుందన్నారు. వాలీబాల్ సంఘం జిల్లా అధ్యక్షులు మురళీయాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్‌లో జాతీయపోటీలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు సహకారం అందిస్తున్న బీవీఆర్ ఐటీ ఛైర్మన్ విష్ణురాజుకు రుణపడి ఉంటామన్నారు. శివ్వంపేట జడ్పీటీసీ కమల, నర్సాపూర్ సర్పంచి వెంకటరమణారావు తదితరులు మాట్లాడారు. తెరాస జిల్లానాయకులు అశోక్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులు రాణించాలి: చింతాప్రభాకర్

క్రీడాకారులు గెలుపుఓటములను లెక్కచేయకుండా రాణించడానికి ప్రయత్నించాలని సంగారెడ్డిఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. నర్సాపూర్‌లో జరుగుతున్న వాలీబాల్ పోటీలను సోమవారం ఆయన తిలకించారు. ప్రతీ ఒక్కరూ మంచి ప్రతిభ చాటేందుకు ప్రయత్నించాలన్నారు. వాలీబాల్ సర్వీస్‌చేసి ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ బాలుర జట్లమధ్య పోటీని ప్రారంభించారు. రాష్ట్రఅధ్యక్షులు రమేశ్ బాబు, కార్యదర్శి మనోజ్‌రెడ్డి, ఒలంపిక్‌అసోసియేషన్ కార్యదర్శి గోపీసింగ్, గుమ్మడిదల సర్పంచి సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.



ఆంధ్రప్రదేశ్ జట్టుతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్

# ఆట కలిపింది అందరినీ

## వెల్లివిరుస్తున్న స్నేహభావం

న్యూస్‌టుడే, నర్సాపూర్

**క్రీడల్లో** సత్తాచాటేందుకు వివిధ రాష్ట్రాల నుంచి పలువురు విద్యార్థులు నర్సాపూర్‌కు చేరుకున్నారు. నిర్వాహకులు వీరికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు. సాధారణంగా ఒక్కో రాష్ట్రానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. భాషలు వేరు. ఆచారాలు, సంప్రదాయాలు వేరు. ఇక్కడికి తరలి వచ్చిన విద్యార్థులంతా తమ అలవాట్లను తమ సంప్రదాయాలను ఒకరితో ఒకరు పంచుకుంటున్నారు. ఆహారపు అలవాట్లు ఒక్కో ప్రాంతానికి ఒక్కో విధంగా ఉంటాయి.



క్రీడాకారులకు వడ్డిస్తున్న మురళీయాదవ్

ఇక్కడికి వచ్చిన వారు తమతో తీసుకువచ్చిన పదార్థాలను తోటివారికి అందజేస్తున్నారు. వాటి ప్రత్యేకతలను వివరిస్తున్నారు. తాము ఏప్రాంతంనుంచి వచ్చాము. ఎక్కడ చదువుకుంటున్నాము, కుటుంబసభ్యుల వివరాలు తెలియజేసుకుంటున్నారు. ఉన్నత విద్య తరువాత వచ్చే అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. ఇటువంటి శిబిరాలవల్ల జాతీయబావం పెంపొందుతుందని నిర్వాహకులు చెబుతున్నారు.

ఒక్కొక్కరుగా చూస్తే వారంతా విద్యార్థులు. జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటివచ్చారు. అంతా ఒకేచోట చేరారు. విభిన్నరకాల సంస్కృతులకు చెందిన వారందరినీ ఒకచోటకు చేర్చింది వాలీబాల్ ఆట. అందరికీ అదే ధ్యాస..అదే శ్వాస..జాతీయ స్థాయికి వచ్చినవారంతా ఎక్కడో ఒకచోట వాలీబాల్‌లో ప్రతిభచూపిన వారే. తపన ఉంటేచాలు ప్రతిభ చూపొచ్చని కొత్త తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నర్సాపూర్‌లో జిల్లావాలీబాల్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 38వ సబ్‌జూనియర్ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఇందుకు వేదికయ్యాయి.



భోజనాలు చేస్తున్న క్రీడాకారులు

### పోటీలకు మూడోసారి: మేఘనఆర్వీ (కర్ణాటక)



నేను బెంగళూరులోని సాయివసతిగృహంలో ఉంటూ పదోతరగతి చదువుతున్నా. చిన్నప్పటి నుంచీ వాలీబాల్ అంటేఆసక్తి. అదే ఆసక్తితో గతంలో మొదటిసారి యూపీ,రెండోసారి దిల్లీలోఆడా. మూడోసారి ఇక్కడకు వచ్చాను. ఈ ఆటలో ప్రతిభచాటి స్ఫూర్తిగా నిలవాలన్నదే లక్ష్యం.

### మామను ఆదర్శంగా తీసుకుని: అభిషేక్ (మధ్యప్రదేశ్)



మా మేనమామ వాలీబాల్‌లో మంచి క్రీడాకారుడు. అతన్ని ఆదర్శంగా తీసుకొని క్రీడలో రాణిస్తున్నాం. పదవతరగతి చదువుతూనే ఈ పోటీల్లో పాల్గొనడం నిజంగా అదృష్టం. ఇక్కడి స్నేహపూర్తి వాతావరణం ఎంతగానో నచ్చింది.

### పూర్వవైభవం కోసం

గజ్జెల రమేశ్‌బాబు

(వాలీబాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు)



రాష్ట్రవిభజన జరిగాక జరుగుతున్న తొలిజాతీయ స్థాయి వాలీబాల్‌పోటీలు ఇవి. ఆటకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. ప్రభుత్వ సహకారం అందుతుందనే ఆశిస్తున్నాం. శిక్షణ శిబిరాలను సంఘం తరపున చేపడుతున్నాం. నర్సాపూర్‌లో ఈ తరహా క్రీడలు నిర్వహించడం ఆనందంగా ఉంది. ప్రతీ ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి.

### ఎక్కడ జరిగినా: పాలాడియా (గుజరాత్)



పదోతరగతి చదువుతూనే వాలీబాల్ ఆటలపోటీలు ఎక్కడ జరిగినా వెళ్లివస్తా. నాకు ఈ ఆటఅంటే చాలా మక్కువ. ప్రతీపోటీల్లో ప్రతిభ చూపడానికి ప్రయత్నిస్తా. సూరత్, జమ్మూలో గతంలో ఆడాను. మూడోసారి ఇక్కడకు వచ్చాను.

### మంచి భవిష్యత్తు: కిరణ్‌రావత్ (ఉత్తరాఖండ్)



వాలీబాల్‌కు మంచి భవిష్యత్తు ఉంది. మూడుసార్లు జాతీయస్థాయి పోటీల్లో ఆడా. గతంలో బనారస్, తమిళనాడుల్లో జరిగిన పోటీల్లో ప్రతిభ చాటా. జట్టులో అటాకర్‌గా మంచి గుర్తింపు ఉంది. మరింతగా ప్రావీణ్యం పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నా.

### విజయమే లక్ష్యం: రుబీఅక్తర్ (జమ్మూకశ్మీర్)




క్రీడల్లో విజయం సాధించడమే లక్ష్యం. జాతీయ స్థాయి పోటీల్లో ఆడడం ఇది అయిదో సారి. గతంలో షియా, దిల్లీ, జమ్ము, సాంబాలో ఆడాను. వాలీబాల్ అంటే నాకు ప్రాణం. పోటీల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతా.

# హోరాహోరీగా వాలీబాల్ పోటీలు


ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల జట్ల మధ్య హోరాహోరీ పోటీ


పోటీపడుతున్న రాజస్థాన్, మహారాష్ట్ర జట్లు


తెలంగాణ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల క్రీడాకారుల పోరు

నర్సాపూర్:

నర్సాపూర్‌లో జరుగుతున్న సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ చాంపియన్‌షిప్ బాలుర, బాలికల పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. రెండో రోజైన సోమవారం లీగ్‌మ్యాచ్ పోటీలు ఆయా రాష్ట్రాల క్రీడాకారుల మధ్య ఆసక్తికరంగా కొనసాగాయి. బాలుర పోటీలలో బీ పూల్‌లో గోవా రాష్ట్ర జట్టుపై ఢిల్లీ జట్టు గెలుపొందగా త్రిపురపై పాండిచ్చేరి, ఉత్తర్‌ప్రదేశ్‌పై హర్యానా, కేరళపై ఉత్తర్‌ప్రదేశ్, పాండిచ్చేరిపై ఢిల్లీ, చండీఘర్‌పై ఒడిశా జట్టు గెలుపొందాయని తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ టెక్నికల్ బోర్డు చైర్మన్ అశోక్ కుమార్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధర్ యాదవ్‌లు తెలిపారు. వారు సోమవారం రాత్రి స్థానిక విలేకరులకు పోటీల వివరాలు తెలిపారు. సీ పూల్‌లో జార్ఖండ్‌పై ఉత్తరాఖండ్, కేరళపై గుజరాత్, రాజస్థాన్‌పై మహారాష్ట్ర రాష్ట్రాల జట్లు గెలుపొందాయి. ఏ పూల్‌లో మధ్యప్రదేశ్‌పై తెలంగాణ జట్టు, మణిపూర్‌పై తమిళనాడు, బీహార్‌పై జమ్ము కాశ్మీర్, ఛత్తీస్‌గఢ్‌పై ఆంధ్రప్రదేశ్ జట్లు గెలుపొందాయి. కాగా డీ పూల్‌లో చండీఘర్‌పై హిమాచల్ జట్టు, ఒడిశాపై పంజాబ్ రాష్ట్రాల జట్లు గెలుపొందాయిన వారు తెలిపారు.

బాలికల విభాగంలో..

జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారిణుల లీగ్ మ్యాచ్ పోటీలలో ఏపూల్ విభాగంలో జార్ఖండ్ రాష్ట్ర జట్టుపై తమిళనాడు జట్టు గెలుపొందిందని అశోక్‌కుమార్, మురళీధర్‌యాదవ్‌లు తెలిపారు. మధ్యప్రదేశ్‌పై తెలంగాణ జట్టు గెలుపొందాయని తెలిపారు. బీపూల్ విభాగంలో గోవాపై పాండిచ్చేరి, ఒడిశాపై వెస్ట్ బెంగాల్,గోవాపై వెస్ట్ బెంగాల్, జమ్ముకాశ్మీర్‌పై ఉత్తరప్రదేశ్ జట్టు గెలుపొందాయని వారు తెలిపారు. సీ పూల్ విభాగంలో ఉత్తరాఖండ్‌పై కేరళ, ఢిల్లీపై రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌పై ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్‌పై ఛత్తీస్‌గఢ్, ఢిల్లీపై ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌పై కేరళ రాష్ట్రాల జట్లు గెలుపొందాయని వారు తెలిపారు. డీ పూల్ విభాగంలో పంజాబ్‌పై కర్ణాటక జట్టు గెలుపొందగా బీహార్‌పై మణిపూర్, గుజరాత్‌పై హర్యానా జట్టు గెలుపొందాయని తెలిపారు.


పోటీలను తిలకిస్తున్న విద్యార్థినులు

# ప్రోత్సాహం భేష్

## శిక్షణ, వసతులూ కల్పిస్తున్నారు

## వారివారి రాష్ట్రాలపై క్రీడాకారుల మనోగతం


తెలంగాణ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన బాలికల జట్ల మధ్య పోటీ

నర్సాపూర్: తమకు తమ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంచి ప్రోత్సాహం లభిస్తోందని పలువురు క్రీడాకారులు తెలిపారు. నర్సాపూర్‌లో జరుగుతున్న సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలలో పలు రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొంటున్న విషయం విదితమే. క్రీడా మైదానాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నారని అన్ని వసతులూ కల్పిస్తున్నారని జాతీయ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు స్కాలర్‌షిప్‌లు సైతం ఇస్తారన్నారు. వివిధ రాష్ట్రాల క్రీడాకారుల మనోగతాలు ఈ విధంగా ఉన్నాయి..

### అవసరమైన శిక్షణ ఇస్తారు


తమ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంచి ప్రోత్సాహం లభిస్తోంది. అన్ని రకాల క్రీడాకారులకు అవసరమైన శిక్షణ ఇప్పిస్తారు. తమ ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఉన్నాయి. ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నందున ఆశించిన స్థాయిలో తమకు రిజర్వేషన్ కోటా అమలు కావడం లేదు.

- రోజిమాల, మణిపూర్

### ఫీజులు సైతం ఉచితం


తమ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తారు. ఇందులో భాగంగా.. ఫీజులు తీసుకోకుండా ఉచితంగా విద్యను బోధిస్తారు. తమకు మంచి వసతులు, పోటీలకు వెళ్లేందుకు వసతులు కల్పిస్తారు. ఉద్యోగాలలో సైతం రిజర్వేషన్లు అమలు చేస్తారు.

- బిల్‌రాజ్,పంజాబ్

### నెల నెలా స్కాలర్‌షిప్ ఇస్తున్నారు


జాతీయ స్థాయికి ఎంపికైన తనకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నెలకు వెయ్యి రూపాయల స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందుతోంది. శిక్షణ సమయంలో మంచి వసతులు కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి మైదానాలున్నాయి. శిక్షణ బాగానే ఉంది.

- శ్రీకన్య, తెలంగాణ

### ప్రోత్సాహం బాగుంది


తమ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభిస్తోంది. తమకు కోచింగ్ కేంద్రాలలో మంచి వసతులు కల్పిస్తున్నారు. పోటీలకు వెళ్లేటప్పుడు రవాణాతో పాటు ఇతర వసతులు ఏర్పాటు చేస్తారు.

- ప్రమేయ, ఆంధ్రప్రదేశ్

### ఆశించిన స్థాయిలో సహకారం లేదు


తమకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందడం లేదు. శిక్షణ ఇస్తున్నప్పటికీ పోటీలకు వెళ్లేందుకు సరైన సహకారం లేదు. తామే రవాణా ఖర్చులు భరించాల్సి వస్తోంది. కోచింగ్ కేంద్రాలలో సైతం మంచి భోజన వసతులు కల్పించడం లేదు. సరైన వసతులు కల్పిస్తే క్రీడాకారులు రాణించే అవకాశాలున్నాయి.

-రోహన్,మధ్యప్రదేశ్

### పాఠశాల స్థాయి నుంచే శిక్షణ


తమకు పాఠశాల నుంచే శిక్షణ ఇస్తున్నారు. విశాలమైన మైదానాలున్నాయి. తమకు వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. కోచింగ్ సమయంలో మంచి భోజనంతో పాటు ఇతర వసతులు ఏర్పాటు చేస్తున్నారు.

- దేవుడు, ఆంధ్రప్రదేశ్

సాక్షి మన నర్సాపూర్ 14
మెదక్
[illegible] 24 | 2015



# జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు



సంగారెడ్డి ఎమ్మెల్యే చింతప్రభాకర్‌కు క్రీడాకారులను పరిచయం చేస్తున్న మురళీధర్‌యాదవ్

నర్సాపూర్:

స్థానికంగా వాలీబాల్ పోటీలను నిర్వహించడంతో మెదక్ జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. నర్సాపూర్‌లో జరుగుతున్న జాతీయస్థాయి వాలీబాల్ పోటీలను ఆయన సోమవారం సంఘీభావం తెలిపేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోటీలు నిర్వహిస్తున్న వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్‌ను అభినందించారు. వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు మురళీధర్‌యాదవ్, మహేశ్‌రెడ్డి, రాము, అశోక్‌కుమార్ తదితరులు తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు పరిచయం చేశారు. వాలీబాల్ నెట్టును వేసి క్రీడాకులను ఉత్సాహపరిచారు. ఆయన వెంట స్థానిక టీఆర్ఎస్ నాయకులు అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పలువురు చేరారు.

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా చూడాలి

## జహీరాబాద్ ఎంపి బీబీపాటిల్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జహీరాబాద్ ఎంపి బీబీపాటిల్

నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపోటములు సహజమని పేర్కొంటూ వాటిని సమానంగా చూసినప్పుడే క్రీడాస్ఫూర్తిని చాటినట్లువుతుందని జహీరాబాద్ ఎంపి బీబీ పాటిల్ అన్నారు. సోమవారం ఆయన నర్సాపూర్‌లో జరుగుతున్న 38వజాతీయ సబ్‌జూనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీయాదవ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రతి రంగంలో గెలుపోటములుంటాయని తెలిపారు. గెలిచిన వారు మితిమీరిన విశ్వాసంతో ఉండకుండా ఓడినవారు కుంగిపోకుండా ముందుకు సాగాలన్నారు. ఓటమి గెలుపునకు నాందిగా భావించి విజయం కోసం చివరిదాక పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, చంద్రశేఖర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపకార వేతనాలను విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ తరపున ఉద్యమం చేపడుతామన్నారు.

**ఏఐఎస్ఎఫ్‌లో చేరిక..**

ఇదిలా ఉండగా గత కొద్ది కాలంలో ఇతర విద్యార్థి సంఘంలో పనిచేసిన బుచ్చయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అజారొద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన చేరారు. ఆయనతో పాటు అశోక్, రవి, బేతయ్య, జాఫార్, శేఖర్, రవికాంత్, రామాంజం, శివకుమార్‌లతో పాటు పలువురు చేరారు.

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా చూడాలి

## జహీరాబాద్ ఎంపి బీబీపాటిల్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జహీరాబాద్ ఎంపి బీబీపాటిల్

నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపోటములు సహజమని పేర్కొంటూ వాటిని సమానంగా చూసినప్పుడే క్రీడాస్ఫూర్తిని చాటినట్లువుతుందని జహీరాబాద్ ఎంపి బీబీ పాటిల్ అన్నారు. సోమవారం ఆయన నర్సాపూర్‌లో జరుగుతున్న 38వజాతీయ సబ్‌జూనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీయాదవ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రతి రంగంలో గెలుపోటములుంటాయని తెలిపారు. గెలిచిన వారు మితిమీరిన విశ్వాసంతో ఉండకుండా ఓడినవారు కుంగిపోకుండా ముందుకు సాగాలన్నారు. ఓటమి గెలుపునకు నాందిగా భావించి విజయం కోసం చివరిదాక పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, చంద్రశేఖర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

హత్నూర నవంబరు

తెలంగాణ టీచర్స్ యూనియన్ హత్నూర మండలంశాఖ నూతన కార్యా వర్గాన్ని ఏకగ్రీవంగా ఏన్నుకున్నట్లు జిల్లా కన్వీనర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. నూతన అధ్యక్షులు భీమ్‌గోండ (హత్నూర), ప్రధాన కార్యాదర్శిగా జీవివి దివాకర్(బోర్పట్ల), అసోసియేట్ అధ్య క్షులుగా వై.వెంకటస్వామి(సిరిపురం) మార్(రెడ్డిఖనాపూర్), బి.ఏస్.రవికుమ కె.అరుణ(బోర్పట్ల), కార్యాదర్శులుగా (సికింద్లాపూర్), జె.రాం చందర్(కొ మహిళా కార్యాదర్శిగా కె. సవిత కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాలస్వామీ హజరయ్యారని అ

## స్వయం ఉపాధి

జోగిపేట న

స్వయం ఉపాధి కోసం బిసి, సంబంధించి సోమవారం స్థానిక అధికారులు, ఎంపిడిఓ శ్రీనివాస్‌లు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రబ ఏస్సీ కార్పొరేషన్ల ద్వారా ఆంధ్రబ్యా మేర రుణాలు ఇవ్వనున్నట్లు మండలంలో మొత్తం ధరఖాస్తులు

## ఏడ్ల బండి

### ఇరువు

జోగిపేట రూరల్ నవంబర్ 23. ఇనోవా కారు ఢీకొన్న సంఘటన పరిధిలోని అల్మాయిపేట శివా చోటుచేసుకుంది. ఇందుకు స విజయరావు కథనం ప్రకారం. అంజయ్య, విరయ్యలు పశువుల వెళ్తుండగా అల్మాయిపేట శివారు ఇందులో ప్రయణిస్తున్న అంజయ స్థానిక అసుపత్రికి తరలించి అ అసుపత్రికి తరలించి, సంబంధి చేస్తున్నట్లు ఏస్ఐ తెలిపారు.



మాట్లాడుతున్న హరీశ్‌రావు. చిత్రంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు



చిన్నారుల నృత్యాలు



తెలంగాణ జట్టుతో హరీశ్‌రావు

# క్రీడాస్ఫూర్తి చాటాలి

న్యూస్‌టుడే, నర్సాపూర్

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని రాష్ట్రభారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. మెదక్‌జిల్లా నర్సాపూర్‌లో 38వ సబ్‌జూనియర్ జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలీబాల్ క్రీడ ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందన్నారు. నర్సాపూర్‌లో ఇండోర్‌స్టేడియం ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. ఇందుకోసం రూ. 1.30కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం క్రీడలకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. మెదక్‌ఎంపీ ప్రభాకర్‌రెడ్డి హిందీలో ప్రసంగించి క్రీడాకారులను ఆకట్టుకున్నారు. నర్సాపూర్‌ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి బీవీఆర్‌ఐటీ యాజమాన్యం సహకారం అందించడం ప్రశంసనీయమన్నారు. వాలీబాల్‌సంఘం జిల్లాఅధ్యక్షులు మురళీయాదవ్ మాట్లాడుతూ వాలీబాల్ క్రీడను గ్రామస్థాయిలో విస్తరిస్తామన్నారు. జడ్పీఛైర్‌పర్సన్ రాజమణి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి మనోజ్‌రెడ్డి [illegible]



హరియాణా, మణిపూర్ బాలికల జట్ల మధ్య పోటీ

ఓయూరిజిస్ట్రార్ ప్రొఫెసర్ సురేశ్, నర్సాపూర్ సర్పంచి రమణారావులు మాట్లాడారు. అంతకుముందు క్రీడలపతాకాన్ని హరీశ్‌రావు ఆవిష్కరించారు. క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జడ్పీటీసీలు పల్లెజయశ్రీ, కమల, ఎంపీపీ హరికృష్ణ, తెరాస జిల్లానాయకులు అశోక్‌గౌడ్,చంద్రాగౌడ్, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు. తొలుత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జట్లమధ్య పోటీలను మంత్రి హరీశ్ [illegible]

నుంచి, బాలురకు సంబంధించి 27రాష్ట్రాల వాలీబాల్‌జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 700లమంది క్రీడాకారులు తరలివచ్చారు.

## హోరాహోరీగా తలపడిన జట్లు

**నర్సాపూర్:** జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో ఆయారాష్ట్రాల నుంచి పాల్గొంటున్న జట్లు లీగ్‌మ్యాచ్‌లలో హోరాహోరీగా తలపడుతున్నాయి. ఆదివారం ఉదయం పోటీలు ప్రారంభించగానే బాలికల విభాగంలో మణిపూర్ జట్టుపై హర్యాణా, పంజాబ్ జట్టుపై గుజరాత్, ఢిల్లీ జట్టుపై కేరళ, ఛత్తీస్‌ఘడ్ జట్టుపై రాజస్థాన్, ఉత్తరాఖండ్‌పై ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాపై జమ్మూ, తెలంగాణపై తమిళనాడు, మధ్యప్రదేశ్‌పై మహారాష్ట్ర జట్లు విజయం సాధించాయి.

## బాలుర విభాగంలో

జమ్మూపై ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌పై మణిపూర్, గోవాపై కర్నాటక, పాండిచ్చేరిపై హర్యాణా, మధ్యప్రదేశ్‌పై ఝార్ఖండ్, తెలంగాణపై కేరళ, చండీఘర్‌పై పశ్చిమబెంగాలు

## పీజీ కళాశాల ప్రారంభం

**నర్సాపూర్:** నర్సాపూర్‌లో పీజీకళాశాల తరగతులను ఆదివారం మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్‌లో పీజీకళాశాల ఏర్పాటు విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నిరంతర కృషివల్లే నర్సాపూర్‌కు పీజీకళాశాల మంజూరైందన్నారు. ఇందుకోసం రూ. 23కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. 30 అధ్యాపక, 70 ఇతర పోస్టులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం రూ. 2కోట్లు విడుదలయ్యాయన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో రూ. 300కోట్లతో రోడ్లఅభివృద్ధి పనులు సాగుతున్నాయని చెప్పారు. రూ. 120 కోట్లతో నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఓయూరిజిస్ట్రార్ సురేశ్ మాట్లాడుతూ ఇక్కడి కళాశాలలో ప్రారంభిస్తున్న అయిదు కోర్సులను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ పీజీకళాశాలకు పక్కాభవనాల నిర్మాణం కోసం 20ఎకరాల భూమిఅవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మెదక్‌ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ,జడ్పీఛైర్మన్ రాజమణి, జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షులు మురళీయాదవ్, రాష్ట్ర అధ్యక్షులు రమేశ్‌బాబు, కార్యదర్శి

మాసాయిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మందిరంలో సాయినాథునికి మంగళహారతి ఇస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వార్త 8లో..

# క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యం

- మంత్రి హరీష్‌రావు

నర్సాపూర్,నవంబర్ 22: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాదాన్యత నిస్తుందని భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆదివారం రాత్రి జాతీయస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ క్రీడలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు 27రాష్ట్రాలకు చెందిన బాల, బాలికలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కంకణబద్ధులమై పని చేస్తున్నామని అన్నారు. గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక క్రీఢా మైదానం ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామని అన్నారు. క్రీడాకారులు తమ స్ఫూర్తిని ప్రదర్శించి దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరకదారుఢ్యాన్ని పెంపొందించ గలవని అభిప్రాయపడ్డారు. సమావేశంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రాజమణి, జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్, సర్పంచ్ రమణారావు, జడ్పిటిసి సభ్యులు కమల, జయశ్రీ, ఎంపిపి హరీష్, సహకార బ్యాంకు చైర్మన్ సత్యనారాయణగౌడ్ నాయకులు పాల్గొన్నారు.



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న మంత్రి హరీష్‌రావు, నర్సాపూర్‌లో పిజి కళాశాలను ప్రారంభిస్తున్న దృశ్యం

**నర్సాపూర్ సర్వతోముఖాభివృద్ధికి కృషి**

నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్లు భారీనీటి పారుదలశాఖ మంత్రి(మిగతా 8వ పేజీలో)

# ఆంధ్రభూమి



## మెదక్

సోమవారం 23 నవంబర్ 2015 8 పేజీలు


మాసాయిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మందిరంలో సాయినాధునికి మంగళహారతి ఇస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వార్త 8లో..

# క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యం

● మంత్రి హరీష్‌రావు

నర్సాపూర్,నవంబర్ 22: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాదాన్యత నిస్తుందని భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆదివారం రాత్రి జాతీయస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ క్రీడలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు 27రాష్ట్రాలకు చెందిన బాల, బాలికలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కంకణబద్ధులమై పని చేస్తున్నామని అన్నారు. గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక క్రీఢా మైదానం ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామని అన్నారు. క్రీడాకారులు తమ స్ఫూర్తిని ప్రదర్శించి దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరకదారుఢ్యాన్ని పెంపొందించగలవని అభిప్రాయపడ్డారు. సమావేశంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రాజమణి, జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్, సర్పంచ్ రమణారావు, జడ్పీటిసి సభ్యులు కమల, జయశ్రీ, ఎంపిపి హరీష్, సహకార బ్యాంకు చైర్మన్ సత్యనారాయణగౌడ్ నాయకులు పాల్గొన్నారు.



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న మంత్రి హరీష్‌రావు, నర్సాపూర్‌లో పిజి కళాశాలను ప్రారంభిస్తున్న దృశ్యం

**నర్సాపూర్ సర్వతోముఖాభివృద్ధికి కృషి**

నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్లు భారీనీటి పారుదలశాఖ మంత్రి(మిగతా 3వ పేజీలో)

నర్సాపూర్‌లో జాతీయ వాలీ
బాల్ పోటీల ప్రారంభం
సందర్భంగా క్రీడాజ్యోతిని
వెలిగిస్తున్న మంత్రి
హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే
మదన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్
రాజమణి, వాలీబాల్ సంఘం
జిల్లా అధ్యక్షుడు
మురళీయాదవ్, ఎంపీ
ప్రభాకర్‌రెడ్డి త



1వ పేజీ తరువాయి




# ఉల్లాసంగా..
# ఉత్సాహంగా..

- ప్రారంభమైన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు
- పాల్గొన్న 29 రాష్ట్రాల క్రీడాకారులు
- ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోంది
- కొత్త రాష్ట్రంలో జాతీయ పోటీలు శుభపరిణామం
- నర్సాపూర్‌లో ఇండోర్ స్టేడియానికి రూ. 1.30 కోట్లు
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

సెంటర్ స్ప్రెడ్‌లో..

జాతీయ స్థాయి 38వ సబ్ జూనియర్ వాలీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.. దేశవ్యాప్తంగా 29 నుంచి క్రీడాకారులు పాల్గొంటున్న ఈ పోటీలకు మంత్రి హ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించారు.. క్రీ నుంచి గౌరవవందనం స్వీకరించిన మంత్రి.. మైదానంలో ఆ పరిచయం చేసుకొని.. వాలీబాల్ సర్వ్‌తో పోటీలను ప్రారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రాష్ట్రంలో జాతీ పోటీలు జరగడం శుభపరిణామమన్నారు. మన ఆటగాళ్లు పేరుతో పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నా పూర్ పట్టణంలో ఆరెకరాల్లో రూ. 1.30 కోట్లతో అన్ని ఇండోర్ స్టేడియాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

- నర్సాపూర్, న

సాగర్ రిజర్వాయర్

## భూసేకరణ వేగవంతం

- ఇప్పటికే 653 ఎకరాలకు నోటిఫికేషన్
- త్వరలో మరో 600 ఎకరాలకు కూడా..
- పరిహారం చెల్లింపునకు రూ. 50 కోట్లు సిద్ధం
- ప్రత్యేక చొరవ తీసుకుంటున్న మంత్రి హరీశ్‌రావు
- సేకరణలో వేగం పెంచిన ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి

6


రంగనాయక సాగర్ రిజర్వాయర్ నిర్మాణ స్థలం

LIVER CARE
Call: 92461


# సర్వం సిద్ధం

- నేటి నుంచి సబ్ జూనియర్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు
- బీవీఆర్ఐటీ మైదానంలో తలపడనున్న జట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్




జాతీయస్థాయి క్రీడలకు సిద్ధమైన బీవీఆర్ఐటీ మైదానం





నర్సాపూర్‌కు చేరుకున్న కేరళ, పంజాబ్ బాలికల జట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మురళీధర్‌యాదవ్

నర్సాపూర్: తెలంగాణలో మొదటిసారి జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న 38వ సబ్ జూనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు నర్సాపూర్‌లో సర్వం సిద్ధమయ్యింది. వాలీబాల్ అసోసియేషన్, అజయ్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు 22వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు సాగనున్నాయి. దేశంలోని 29 రాష్ట్రాల నుంచి బాలురు, బాలికల జట్లు ఇప్పటికే నర్సాపూర్‌కు చేరుకున్నాయి. వారికి వివిధ ప్రాంతాల్లో వసతులను కల్పించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభోత్సవానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు హాజరుకానున్నారు. ఈ టోర్నమెంటు నిర్వహణకు బీవీఆర్ఐటీ కళాశాల మైదానాన్ని తీర్చిదిద్దారు. పగలు, రాత్రి ఆడేందుకు అవసరమైన లైట్లను సైతం ఏర్పాటు చేశారు. బీవీఆర్ఐటీ కళాశాల యాజమాన్యం క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. బాలికలకు సైతం అదే కళాశాలలోని విద్యార్థినుల హాస్టల్‌లో వసతిసౌకర్యం కల్పించగా, బాలురకు పట్టణంలోని వివిధ ప్రైవేటు స్కూళ్లతోపాటు ఇతర చోట్ల ఏర్పాట్లు చేశారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి క్రీడాకారులతోపాటు కోచ్‌లు, ఇతర ప్రతినిధులు వస్తున్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్ యాదవ్ తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి జాతీయ స్థాయిలో తెలంగాణ జట్టు ఆడుతుండడంతో అందరి దృష్టి వారిపైనే ఉంది. ఏదేమైనా జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు ఐదు రోజుల పాటు నర్సాపూర్ ప్రాంత ప్రజలకు కనువిందు చేయనున్నాయని చెప్పవచ్చు.

తున్నారు.
ను ఉంచి..
ు. ఇలాంటి
మంది వరకు
యి పరిశీలనలో
శాఖ అధికారులు
చారణ చేపడితే
ంగలు బయటకు
ే అవకాశం ఉంది.

రం

# ఆట షురూ




13 లో▶

నర్సాపూర్: 38వ సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం నర్సాపూర్‌లో ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మంత్రి హరీశ్‌రావు వాలీబాల్ సర్వీస్ చేసి పోటీలను ప్రారంభించారు. తొలి రోజు తెలంగాణ బాలుర, బాలికల జట్లు ఓటమి చెందాయి.

# జిల్లాలో జాతీయపోటీలు జరగడం అదృష్టం

## నర్సాపూర్‌లో కోటి30లక్షలతో స్టేడియం ఏర్పాటు

## రాష్ట్రభారీనీటిపారుదలశాఖ మంత్రి తన్నీరుహరీష్‌రావు

నర్సాపూర్, నవంబర్ 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉందని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీ రుహరీష్‌రావు వెల్లడించారు. ఇందు కోసం అవసరమైన సహాయసహకా రాలను ఎల్లవేళలా అందించనున్నట్లు చెప్పారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొదటిసారిగా జాతీయ సబ్‌జూనియర్ వాలీబాల్ ఛాంపియ న్షిప్ పోటీలు జిల్లాలో జరగడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని బివిఆర్ఐటి క్యాంపస్ లో 38వ జాతీయ సబ్ జూనియర్

(మిగతా 12వ పేజీలో)



క్రీడాజ్యోతిని వెలిగించి జాతీయపోటీలను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

23/11/15

# క్రీడల ప్రోత్సాహంపై ప్రత్యేక శ్రద్ధ

■ భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ■ సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ పోటీల ప్రారంభం

నర్సాపూర్: క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నర్సాపూర్ లోని బీవీఆర్‌ఐటీ కళాశాల మైదానంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్, అజయ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 38వ సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. మొదటిసారి తెలంగాణలోని నర్సాపూర్‌లో జాతీయపోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. గత పాలకులు క్రీడలను పూర్తిగా విస్మరించారని, అయితే తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహానికి పెద్దఎత్తున నిధులను వెచ్చించడంతోపాటు గ్రామీణస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు స్నేహపూర్వక వాతావరణంలో క్రీడల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో వాటిని స్వీకరించి క్రీడలను విజయవంతంగా ముగిసేటట్లు సహకరించాలన్నారు. ఇదిలా ఉండగా నర్సాపూర్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.కోటి 30 లక్షలను మంజూరు చేయడంతోపాటు ఆరెకరాల స్థలంలో స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మనోజ్‌రెడ్డి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్, కార్యదర్శి వెంకటేశం, డీసీసీబీ వైస్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీలు జయశ్రీ, కమల, ఎంపీపీ హరికృష్ణ, నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావు, నాయకులు నర్సింహారెడ్డి, నర్సింగరావు, అశోక్‌గౌడ్, రమేశ్ నాయక్, మన్సూర్, భిక్షపతి, వెంకట్‌రెడ్డి, చంద్రాగౌడ్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా పోటీలు ప్రారంభం

నర్సాపూర్: సబ్‌జూనియర్ జాతీయ వాలీబాల్ పోటీలు నర్సాపూర్‌లో ఆదివారం బీవీఆర్‌ఐటీ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఉదయం 8గంటలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పోటీలను మైదానం వద్ద కోర్టులో కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. మైదానంలో ఒకేసారి ఆరు మ్యాచ్‌లు ఆడేలా కోర్టులను ఏర్పాటు చేశారు. మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్‌లో బాలికల విభాగంలో పాండిచ్చేరిపై పశ్చిమబెంగాల్ గెలుపొందగా, ఒడిశాపై జమ్ముకాశ్మీర్, తెలంగాణపై తమిళనాడు, మణిపూర్‌పై హర్యానా, పంజాబ్‌పై గుజరాత్, ఢిల్లీపై కేరళ, చత్తీస్‌గడ్‌పై రాజస్థాన్, ఉత్తరఖండ్‌పై ఆంధ్రప్రదేశ్ జట్లు విజయం సాధించాయి. అదేవిధంగా బాలుర విభాగంలో మధ్యప్రదేశ్‌పై జార్ఖండ్, తెలంగాణపై కేరళ, చండీఘర్‌పై పశ్చిమబెంగాల్, జమ్ముకాశ్మీర్‌పై ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గడ్‌పై మణిపూర్, గోవాపై కర్ణాటక, పాండిచ్చేరిపై హర్యానా జట్లు విజయం సాధించాయి. ఈ నెల 25వ తేదీ వరకు లీగ్ మ్యాచ్‌లు నిర్వహిస్తుండగా, 26న ఉదయం క్వార్టర్‌ఫైనల్, 26న సాయంత్రం సెమి ఫైనల్, 27న సాయంత్రం ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టుతో మంత్రి హరీశ్‌రావు



నర్సీస్ చేసి పోటీలను ప్రారంభిస్తూ..







సాంస్కృతి ప్రదర్శనలో చిన్నారులు..

# ిద్దపేట

■ భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశరావు

...డు అజయ్‌యాదవ్ ...జూనియర్ వాలీబాల్ ...స్తున్నాం. కొత్త రాష్ట్రం ...ములు వదకుండా సహ... సిబ్బందికి సూచిం... వసతులను కల్పించ... టీఆర్ఎస్ యూజ... కార్యక్రమం చేయడానికి ... వారికి ప్రత్యేకంగా

...అధికారికంగా క్రీడా ...తో పాటు ఇతర రాష్ట్ర ... చేశారు. వాలీబాల్ ...న్నారు. సంగారెడ్డికి ...మి విద్యార్థులు ప్రద... ఈ కార్యక్రమంలో ... వైస్‌చైర్మన్, స్థానిక ... అసోసియేషన్ రాష్ట్ర ... కార్యదర్శి మనోజ్, ...ధాన కార్యదర్శి వెంక... ప్రసాద్‌గుప్తా, రమేష్‌నా

యక్‌లతో పాటు పలువురు నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

**ఆరు ఎకరాల్లో పూర్తిస్థాయి క్రీడామైదానం..**

స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కోరిన విధంగా నర్సాపూర్ పట్టణంలో ఆరుఎకరాల స్థలంలో అన్ని విభాగాలు, మౌలిక వసతులతో పూర్తిస్థాయి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్ కోరినట్లు రూ.1.30 కోట్లతో ఇండోర్ స్టేడియానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.

**అన్ని రంగాల్లో ముందుకు..**

ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి కృషిచేస్తున్నారని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అందులో భాగంగా క్రీడలలో పూర్తిస్థాయి అవగాహన ఉన్న వ్యక్తిగా రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించడానికి కృతనిశ్చయంతో ఉన్నారు.

**నర్సాపూర్‌లో క్రీడలు సంతోషకరం..**

రాష్ట్రం ఏర్పాటైన తరువాత మొదటిసారి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. నర్సాపూర్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కాయకష్టం కృషిచేస్తా అన్నారు.

**గత పాలకుల నిర్లక్ష్యమే..**

గత పాలకుల వల్లనే క్రీడల్లో రాణించలేకపోయామని వాలీబాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మురళీయాదవ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించలేదని, క్రీడల్లో మన ప్రాంతం ఎంతో వెనబాటుకు గురైందన్నారు. ఈ క్రీడా పోటీలతో ఎంతో మంది యువ క్రీడాకారులు గుర్తింపుపొందుతారని అన్నారు.

## అజయ్ స్మారకార్థం వాలీబాల్ పోటీలు



జడ్పీ వైస్‌పర్సన్ రాజమణి, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్ దంపతుల ఏకైక కుమారుడు అజయ్ యాదవ్ స్మారకార్థం ఈ వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. 22నుంచి 27వరకు జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు జరుగనున్నాయి. 1988 జూలై 2న అజయ్‌యాదవ్ జన్మించాడు. బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న సమయంలో అతని స్నేహితులతో కలిసి నర్సాపూర్‌కు బైక్‌పై వస్తున్న క్రమంలో 2008 జూలై 2న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కొడుకు లేని లోటును నిరుపేదల సేవలో చూసుకుంటున్నామని, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు అజయ్ తల్లిదండ్రులు తెలిపారు. పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, అజయ్ యాదవ్ పేరుతో మినరల్ వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేసి రూ.2కే 20లీటర్ల తాగునీరు అందిస్తున్నారు.



టపాకాయల మో...



మైదానంలో పలు రాష్ట్రాల...





గెలిచిన సంబ...



క్రీడా జ్యోతి వెలిగిస్తున్న మంత్రి హరీశ్‌రావు



క్రీడాకారుల వందనం స్వీకరి

# క్రీడలకు

■ జాతీయస్థాయి క్రీడలు శుభప

నర్సాపూర్, నమస్తే తెలంగాణ / వెల్దుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోంది, కొత్త రాష్ట్రంలో జాతీయ వాలీబాల్ పోటీలను నిర్వహించడం శుభపరిణా మమని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ ఐటీ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న 38వ జాతీయ సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం రావడంకోసం 40 సంవత్సరాలుగా కొట్లాడుతుంటే 2014లో కొత్త రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్రం ఏర్పడిన ఏడాదిన్నర కాలం లోనే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు మన రాష్ట్రంలో, అది మన సీఎం కేసీఆర్ సొంతజిల్లా మెదక్‌లో నిర్వహిం చడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎక్కడికి పోయిన ఆంధ్రప్రదేశ్ పేరుతో పోటీల్లో పాల్గొనేవాళ్లం. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం పేరుతో పాల్గొనడం సంతో షంగా ఉందన్నారు. కొత్త రాష్ట్రం ఉందని మీ అందరికీ తెలవడానికి మంచి అవకాశం. గత సంవత్సరం ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో తమిళనాడు జాతీ యస్థాయి వాలీబాల్ చాంపియన్ షిప్ గెలుచుకుంది. ఈ ఏడాదికూడా అదే సాంప్రదాయాన్ని కొనసాగిద్దామని మంత్రి అన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణిము

లేయాడ
స్మారకార్థం
పోటీలను
కాలుష్టీ లో
కరించాల
చారు. క్రీ
దానికి
మాన్యం
ముందు
కృతజ్ఞత
వేదిక
పోటీల
జట్ల క్రీ
సర్వీస్
చెందిన
ర్శించిన
జడ్పీ చై
పర్సం
అధ్యక్షు
వాలీబా
దేశ్వర్లు



క్రీడాకారులతో మంత్రి హరీశ్‌రావు



కౌగిలించుకున్న 'విజయం'

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి


### - ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్, నమస్తే తెలంగాణ : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణ సమీ పంలోని బీవీఆర్‌ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ వాలీబాల్ క్రీడలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి క్రీడలను ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడ లవల్ల స్నేహభావం పెంపొందడమే కాకుండా, మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నర్సాపూర్‌లో జాతీయ వాలీబాల్ క్రీడలకు వేదికకావడం సంతోషంగా ఉంద న్నారు.

**పోటీలు ప్రారంభం**

స్థానిక బీవీఆర్‌ఐటీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 8 కోర్టులలో మొదటి రోజు పోటీలలో 14బాలుర జట్లు, 18 బాలికల జట్లు పాల్గొన్నాయి. బాలుర జట్టులో జార్ఖండ్‌పై మధ్యప్రదేశ్ జట్టు గెలుపొందింది. తెలంగాణపై కేరళ జట్టు విజయం సాధించింది. చండీగఢ్‌పై పశ్చిమ బెంగాల్ విజయం సాధించింది. జమ్ముకాశ్మీర్‌పై ఆంధ్రప్రదేశ్ జట్టు, చత్తీస్‌ఘడ్‌పై మణిపూర్, గోవాపై కర్నాటక, పాండిచ్చేరిపై హర్యానా జట్లు విజయం సాధించాయి. బాలికల జట్లలో పాండిచ్చేరిపై పశ్చి మబెంగాల్, ఒడిశాపై జమ్ముకాశ్మీర్, తెలంగాణపై తమిళనాడు, మధ్యప్ర దేశ్‌పై మహారాష్ట్ర, మణిపూర్‌పై హర్యానా, పంజాబ్‌పై గుజరాత్, ఢిల్లీపై కేరళ, చత్తీస్‌ఘడ్‌పై రాజ స్థాన్, ఉత్తరాఖండ్‌పై ఆంధ్రప్రదేశ్ జట్లు విజయం సాధించాయి.





పోటీల్లో హోరాహోరీగా తలపడుతున్న దృశ్యం

